మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
మంగళవారం | 14 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 5





# సిఎం పర్యటన వాయిదా

## 15న కొండగట్టుకు రానున్న కెసిఆర్

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 13 (మనం న్యూస్): ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు కొండగట్టు పర్యటన వాయిదా పడింది. మంగళవారం కొండగట్టు దేవ స్థానానికి రానున్నట్లు ప్రకటించిన సిఎం కార్యాలయం, ఆ రోజున భక్తుల తాకి డి అధికంగా ఉండనున్న నేపథ్యంలో సిఎం పర్యటనను బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. ఈ నేపథ్యంలో బుధవారం కొండగట్టు క్షేత్రానికి రానున్న కెసిఆర్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చనున్నారు. అనంతరం కొండగట్టు ఆలయంతో పాటు కోనేరు పుష్కరిణి, కొండలరాయుని గుట్ట, సీతమ్మ వారి కన్నీటిధార, భేతాళ స్వామి ఆలయంతో పాటు తదితర ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించనున్నారు. అనంతరం జెఎన్టీయు క్యాంపస్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. అక్కడే మీడియాతో కూడా మాట్లాడనున్నారు.

# గుప్పుమంటున్న గంజాయి



ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 13 (మనం న్యూస్): ఎల్లారెడ్డిపేట మండలంలో గంజాయి అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మండల వ్యాప్తంగా ఎక్కడపడితే అక్కడ గంజాయి లభ్యమవుతుండడంతో అనేక మంది యువత గంజాయికి బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. పోలీసులు పలు మార్లు దాడులు జరిపినప్పటికీ గంజాయి విక్రయాలు మాత్రం నిరాటంకంగానే కొనసాగుతున్నాయి. గంజాయి నింపిన సిగరెట్లను యాభై రూపాయలకొకటి చొప్పున విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మండల వ్యాప్తంగా పలువురు ముఠాగా ఏర్పడి గంజాయి విక్రయాలను గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్నారు. గంజాయి కి అలవాటు పడిన కొంత మంది యువకులు పని పాట లేకుండా తిరుగుతూ డబ్బులు కోసం వారి తల్లిదండ్రులను కూడా ఇబ్బందుల పాలు చేస్తున్నారు, ఇవ్వకపోతే వారి తల్లిదండ్రులపై దాడులకు సైతం ఎగబడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. గంజాయి సేవించిన యువకులు గొడవలకు దిగడం, మహిళలు, విద్యార్థినులను ఇబ్బందులు పెట్టిన సందర్భాలు లేకపోలేదు. ఎల్లారెడ్డిపేట పోలీసులు వేరువేరు సంఘటనలో ఇప్పటి వరకు ఆరుగురికి పైగా కేసులు నమోదు చేసి కొందరిని జైలు కు పంపిన సందర్భాలున్నాయి. గంజాయి అమ్మకాలను అరికట్టడానికి సరఫరా చేసే వ్యక్తులను పట్టుకోడానికి ఎస్ఐ శేఖర్ దృష్టిపెట్టినప్పటికీ, విక్రయదారులు గుట్ట చప్పుడు కాకుండా వ్యవహరిస్తున్నారు.

విచ్చల విడిగా
గంజాయి విక్రయాలు

ఎల్లారెడ్డిపేటలో
రూ.యాభైకో గంజాయి సిగరెట్

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## రాజన్న సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి

2 లో



# మార్చి నెలాఖరులోగా పెండింగ్ పనులు పూర్తి చేయాలి

## కరీంనగర్, మానకొండూరు, చొప్పదండి నియోజకవర్గాలకు రూ.50 కోట్ల నిధులు : మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 13 (మనం న్యూస్): కరీంనగర్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను మార్చి 31వ తేదీలోగా పూర్తి చేయాలని రాష్ట్ర బిసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో పంచాయితీరాజ్, ఆర్ అండ్ బి, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు, కరీంనగర్ నియోజకవర్గంలోని ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్ లు ఇతర ప్రజాప్రతినిధులతో గ్రామాల వారీగా చేపట్టవలసిన పెండింగ్ పనుల వారీగా మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి 50 కోట్ల రూపాయలు మంజూరు చేశారని, దానికి సంబంధించిన పనులను మార్చి 31వ తేదీలోగా పూర్తి చేసి, ఏప్రిల్ నుండి కొత్త ఆర్థిక సంవత్సరంలో మరిన్ని నిధులను మంజూరు చేసుకొని మరింత అభివృద్ధికి ప్రణాళికలను రూపొందించుకోవాలని తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 80 శాతం పనులు పూర్తి చేసుకోవడం జరిగిందని, మిగిలి ఉన్న పనులు త్వరితగతిన పూర్తి మిగతా 2లో..



# మార్చి నెలాఖరులోగా పెండింగ్ పనులు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి..

చేయాలన్నారు. పంచాయతీ రాజ్ నిధులతో టెండర్లు పూర్తయిన పనులు వెంటనే పూర్తి చేయాలని, మిగిలిన పనులకు అంచనాలు సిద్ధం చేయాలని, పనులలో నిర్లక్ష్యంగా వ్యవహరించే గుత్తేదారులను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశించారు. నియోజకవర్గం లో 2.80 లక్షల రూపాయలతో మంజూరు చేసుకున్న సంఘ భవనాలను ఫర్నిచర్ తో సహా పూర్తి చేయాలని, మిగిలిన సంఘ భవనాలకు నిధులు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే మంజూరు చేసుకున్న రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసుకోవడంతో పాటు పంచాయతీ రాజ్ రోడ్లన్నీ పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఇంచుకు నీరు అందించుకుంటు జిల్లా వ్యాప్తంగా అన్ని చెరువులకు సమృద్ధిగా నీరు అందిస్తూ కరీంనగర్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపామని మంత్రి తెలిపారు. పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి పనులను మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేయాలన్నారు. కరెంటు లూజ్ లైన్స్ ను సరిచేయాలని, విరిగిపోయిన స్తంభాలను తొలగించి కొత్తవి అమర్చాలని, విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆర్వి.కర్ణన్, జడ్పి సిఇఓ ప్రియాంక, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, జడ్పిటిసి సభ్యులు కరుణ, పి.లలిత, పంచాయితీ రాజ్ ఎస్ఇ, ఆర్అండ్‌బి ఎస్ఇ, ఇరిగేషన్ ఇఇలు, విద్యుత్ శాఖ ఎస్ఇ గంగాధర్, సిపిఓ కొమురయ్య, ఎంపిపిలు లక్ష్మయ్య, శ్రీలత, కొత్తపల్లి మున్సిపాలిటీ చైర్మన్ రుద్ర రాజు, కో-ఆప్షన్ మెంబర్ సాబీర్ పాషా, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ



సుల్తానాబాద్,ఫిబ్రవరి 13 మనం న్యూస్ : సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మానసిక వికలాంగుల కేంద్రం,ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ నిర్వహించారు. సోమవారం సుల్తానాబాద్ మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన గడ్డం అనిల్ తన తల్లి గడ్డం లక్ష్మీ 18 సంవత్సరాల వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆమె జ్ఞాపకార్థం పండ్ల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం తన తల్లి జ్ఞాపకార్థం సేవ కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం అనిల్ శ్యామల కూతుళ్ల,అల్లుళ్లు శ్రీధర్ అఖిల వెంకటస్వామి విజేత మనమళ్లు,మనవరాలు కృతిక చిన్ను,క్యూటీ,పిట్టల రమేష్,క్యాదాసి రమేష్,ఆషడపు రమేష్,రజక సంఘం నాయకుడు మైసన్న,రాజేష్,సతీష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణంతో గ్రామాలు అనుసంధానం



సుల్తానాబాద్,ఫిబ్రవరి 13 మనం న్యూస్ : గ్రామాలను అనుసంధానం చేస్తూ బీటీ రోడ్డు నిర్మాణాలు చేపట్టడం అభినందనీయమని గొల్లపల్లి ఎంపీటీసీ గట్టు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గొల్లపల్లి గ్రామం నుండి మొగ్గుంపూర్ జాతీయ రహదారి వరకు అలాగే గొల్లపల్లి నుండి నారాయణపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపడుతుండడంతో మూడు గ్రామాల ప్రజలకు అనుకూలంగా ఉంటుందని అన్నారు. ఎన్నో సంవత్సరాల కలను పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మంజూరుకు కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. నిధులు మంజూరు కి సహకరించిన మండల పరిషత అధ్యక్షులు పొన్నామనేని బాలాజీ రావులకు మూడు గ్రామాల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## రాంపూర్‌లో చోరి



హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 13,(మనం న్యూస్) : మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన ఎలిగేటి రాజు ఇంట్లో చోరి జరిగినట్లు గ్రామస్థులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రాజు భార్య, కొడుకు ఈ నెల 11న దైవ దర్శనానికి వెళ్లి సోమవారం ఉదయం ఇంటికి చేరుకోగా ఇంటి తాళం పగిలి ఉంది. ఇంట్లో వెళ్లి చూసేసరికి ఇంట్లో సామాన్లు చిందరవందరగా పడేసి ఉండటంతో పాటుగా, బీరువాలో ఉన్న రూ. 60 వేల నగదుతో పాటు రెండున్నర తులాల బంగారు ఆభరణాలను గుర్తు తెలియని దొంగలు దొంగలించారు.ఈ మేరకు బాధితురాలు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ రాజన్న ఘటన స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## శ్రీవారి సేవలో ప్రభుత్వ విప్



హుజూరాబాద్‌టౌన్,ఫిబ్రవరి 13,(మనం న్యూస్) : ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి సోమవారం తిరుమలలోని వెంకటేశ్వర స్వామిని దర్శనార్థం రేణికుంట విమానాశ్రమానికి చేరుకొగా టీటీడీ తెలంగాణ మాజీ అనుసంధాన అధికారి దొంత రమేష్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రభుత్వ విప్ కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు. కాగా పాడి కౌశిక్‌రెడ్డి వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమల నుంచి తిరిగి హైద్రాబాద్ నుంచి చేరుకోగా.. వారికి బీఆర్ ఎస్ నాయకులు ఎండి అమ్జదుల్లాఖాన్; గందె శ్రీనివాస్, అర్కె రమేష్, అపరాజ ముత్యంరాజు, కుమార్‌లు మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 13, (మనం న్యూస్): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 19 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు బి సత్య ప్రసాద్, ఎన్ ఖీమ్యా నాయక్, ఇంచార్జి డిఆర్ఓ టి శ్రీనివాస్, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి



హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 13,(మనం న్యూస్) : మండలంలోని రాంపూర్ గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధురాలు మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాంపూర్ గ్రామానికి చెందిన మూదం చంద్రకళ(60) అనే వృద్ధురాలు జమ్మికుంట-హుజూరాబాద్ ప్రధాన రహదారిపై వెళ్తున్న క్రమంలో ఓ లారీ అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఘటన స్థలానికి చెందిన పోలీసులు చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించిన అనంతరం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## అక్రమ నిర్మాణాలు జరిపితే శాఖపరమైన చర్యలు



హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 13,(మనం న్యూస్) : గ్రామంలో అక్ర మ నిర్మాణాలు జరిపితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని రంగాపూర్ సర్పంచ్ బింగి కరుణాకర్ అన్నారు. మండలంలోని రంగాపూర్ గ్రామంలో పద్మశాలి సంఘానికి సంబంధించిన భూమిని గ్రామానికి చెందిన సిద్ది లిఖిత, సిద్ది మధుసూదన్‌లు ఆక్రమించుకోగా, పద్మశాలి సంఘం నాయకులు గత సంవత్సరం ఆగస్టు నెలలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు విచారణ జరుపగా.. పద్మశాలి సంఘానికి సంబంధించిన 45 గజాల భూమిని ఆక్రమించినట్లు వెల్లడైంది. ఈ మేరకు అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలంటూ జిల్లా పంచాయతీ అధికారి.. గ్రామపంచాయతీ అధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికి పట్టించుకోకపోవడంతో పద్మశాలి సంఘం నాయకులు హైకోర్టును ఆశ్రయించటంతో నిజా నిర్ధారణాలను పరిశీలించి అక్రమ కట్టడాన్ని కూల్చివేయాలని ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మేరకు సోమవారం అక్రమ కట్టడాన్ని గ్రామపంచాయతీ పాలకవర్గం ఆద్వర్యంలో కూల్చివేశారు.అనంతరం సర్పంచ్ మట్లాడుతూ అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టిన, పరిమితి మించి భవన నిర్మాణాలు జరిగిన, నిబంధనలకు విరుద్ధంగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన చర్యలు తీసుకుంటామన్నారు.

## సంపూర్ణమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలి



హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 13,(మనం న్యూస్) : యువతులు సంపూర్ణమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్ వైజర్ తిరుమల అన్నారు. సోమవారం మండలంలోని విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో హెల్త్ డైరీ ఆఫ్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా తిరుమల మాట్లాడుత పెళ్లికి ముందు వివాహం తర్వాత స్త్రీలకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. స్త్రీలలో దిన దినము రక్తహీనత పెరుగుతుదని, దీనివల్ల భవిష్యత్తులో అనేక సమస్యలు తలెత్తుతాయని వారు సూచించారు. ఆరోగ్యానికి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఈ దేశం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. మధ్యాహ్నా భోజనంలో సరైన చేయకపోవడం మూలంగా అనేక సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శిరిష, సుజాత, మమత, కవిత, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నూతన నియామకం



హుజూరాబాద్‌టౌన్,ఫిబ్రవరి 13,(మనం న్యూస్) : పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో సోమవారం పట్టణ అద్యక్షుడుగంగిశెట్టి రాజు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ రజక సెల్ పట్టణ కన్వీనర్‌గా పైడాకుల హిమసాగర్‌ను నియమిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

# పోలీసు కమిషనరేట్ కేంద్రంలో 'కంటి వెలుగు'



కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 13 (మనం న్యూస్)ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తోన్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం కరీంనగర్ పోలీసు కమిషనరేట్ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడులు శిబిరాన్నిప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడులు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని పోలీసు కుటుంబాలకు చెందిన సభ్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దృష్టిలోపం గురించి ఎలాంటి అనుమానం ఉన్నా వెంటనే కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పోలీసు కుటుంబాలకు చెందిన సభ్యులందరూ పరీక్షలు చేయించుకోవాలని, ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే పూర్తిస్థాయిలో చికిత్సలు చేయించడం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా సిపి సుబ్బరాయుడుతో పాటుగా పోలీసు కుటుంబాలకు చెందిన 200 మంది ఈ శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి జవేరియా, అడిషనల్ డిసిపి జి.చంద్రమోహన్, టౌన్ ఏసిపి తుల శ్రీనివాసరావు, సిఏఆర్ ఏసిపి సి.ప్రతాప్, ఏస్బిఐ జి.వెంకటేశ్వర్లు, ఆర్ఐలు సురేష్, మల్లేశం, జానిమియా తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిళ్లు అందించాలని

### సిఐటియు ధర్నా



కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 13 (మనం న్యూస్)ః రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా భవన నిర్మాణ కార్మికులకు మోటారు సైకిళ్లను అందించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు అనుబంధ తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్, యూనియన్ జిల్లా అధ్యక్షులు కదిరే రమేష్, కోశాధికారి వట్టి జగదీష్, ఉపాధ్యక్షులు పల్ల తిరుపతి, నెల్లి కనకయ్య, జంభుక వెంకన్న, సహాయ కార్యదర్శి మల్లారెడ్డి, ఏళ్ళందుల రవి, నాయకులు రుద్రారం నారాయణ, నగెల్లి లక్ష్మణ్, సర్జన్ స్వామీ, గడిపే దుర్గఎల్లయ్య, సరాజన్ సంపత్, సుధాకర్, లక్ష్మణ్, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి చెక్కు అందించిన విద్యుత్ అధికారులు



జమ్మికుంట రూరల్, ఫిబ్రవరి 13 (మనం న్యూస్)ః గత ఏడాది విద్యుత్ షాక్ తో మరణించిన జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన పులవేన శ్రీనివాస్ కుటుంబానికి విద్యుత్ శాఖ అధికారులు ఐదు లక్షల రూపాయల విలువ చేసే చెక్కును సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఎడి రవీందర్, ఎఇ రమేష్, గ్రామ సర్పంచ్ బోజం కల్పనా తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల ప్రతిష్ఠాపనకు పిఎంకె ఫౌండేషన్ విరాళం



జమ్మికుంట రూరల్, ఫిబ్రవరి 13 (మనం న్యూస్)ఃకరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కోరపల్లిలో గ్రామ దేవతలు భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్టాపన కోసం పల్లె మొగులయ్య, కనకమ్మ గౌడ్ ల జ్ఞాపకార్థం వారి కుమారుడు పిఎంకె ఫౌండేషన్ అధినేత పల్లె ప్రభాకర్ గౌడ్, సుజాత గౌడ్ దంపతులు ఆరు లక్షల 50వేల రూపాయల విరాళం అందించారు. అమ్మవార్లకు గద్దెనిర్మాణం, పాలిష్ బండ, రేయిలింగ్ స్టీల్ పైపులు అమ్మవారి విగ్రహాలు, చలువ పందిళ్ళు, యాగశాల, లైటింగ్, మైక్ సెట్టింగ్ ఏర్పాట్లకు గాను ఈ మొత్తాన్ని విరాళంగా గ్రామ భూలక్ష్మి, మహాలక్ష్మి ఉత్సవ కమిటీకి అందించారు. ఉత్సవాల్లో భాగంగా ఈనెల 15న గ్రామంలో పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

### ఎస్సై ఎల్లా గౌడ్



కొత్తపల్లి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్)ః ప్రభుత్వ భూములను ఆక్ర మించే వారిపై చట్టప్రకారంగా చర్యలు చేపట్టనున్నట్లు ఎస్సై ఎల్లాగౌడ్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. మండలంలోని చింత కుంట గ్రామంలో నిర్మిస్తోన్న డబుల్ బెడ్ రూంల విషయంలో మహిళలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వ భూమిని అక్రమించే విధంగా ప్రోత్సహించిన వారితో పాటు ఆక్రమణలకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. భూములను ఆక్రమించేందుకు యత్నించే వారు ఎంతటి వారైన చట్టప్రకారం చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేయనున్నట్లు ఆయన హెచ్చరించారు.

## వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ ఎ+ గ్రేడ్




తిమ్మాపూర్, ఫిబ్రవరి 13 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణ కాలనీలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ ఎ + గ్రేడ్ లభించినట్లు కళాశాల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంద్ర శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత జనవరి 18,19 తేదీల్లో న్యాక్ బృందం కళాశాలలో పర్యటించి సదుపాయాలు, అకాడమిక్ పరిపాలన, ఫలితాలు, ప్లేస్మెంట్స్, టీచింగ్, లెర్నింగ్ విధానం, పరిశోధన, నవకల్పనలతో పాటు కళాశాలలో వ్యవస్థాపన సౌకార్యాలు, విద్యార్థుల అభిప్రాయం, అధ్యాపకుల సాధనలు, పరిపాలన, విద్యార్థుల సాధనలు, కళాశాలలో ఉత్తమ ఆచరణలు పలు అంశాలపై పరిశీలన జరిపినట్లు తెలిపారు. ఈ పరిశీలన మొత్తానికి నాలుగు పాయింట్లుకు గాను వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల 3.28 పాయింట్లు సాధించిన, వాగేశ్వరి కళాశాలకు న్యాక్ ఏ+ గ్రేడ్ కేటాయించినట్లు తెలిపారు. ఇందుకు కృషి చేసిన అధ్యాపకులు, విద్యార్థులు, సహకారం అందించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, పూర్వ విద్యార్థులకు, ఉపాధి కల్పించిన సంస్థల ప్రతినిధులకు వాగేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల జాయింట్ సెక్రెటరీ డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, కళాశాల వైస్ ప్రెసిడెంట్ వి.బాలకిషన్, సొసైటీ కోశాధికారి శోభాదేవి, మెంబర్లు వి.వినోద్, సిహెచ్.ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.


## మల్లేశం కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



కోనరావుపేట, ఫిబ్రవరి 13 (మనం న్యూస్)ః రాజన్న సిరిసిల్ల కోనరావుపేట వట్టిమల్ల గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు వరాల మల్లేశం తల్లి అనారోగ్యం తో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు బండ నర్సయ్య, సంకినేని రామ్మోహన్ రావు, టిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు గంగసాని రమణారెడ్డి, మండల రైతు కమిటీ అధ్యక్షులు ప్రతాప రెడ్డి, నాయకులు దాదే మల్లేశంలు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## పాఠశాలలో బాషా పండితుల సమస్య తీర్చాలని

### హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పోస్టు కార్డుల ద్వారా విద్యార్థుల వినతి




రాయికల్, ఫిబ్రవరి13 (మనం న్యూస్)ః తమ పాఠశాలలో తెలుగు, హిందీ బోధించే బాషా పండితులు లేక చదువు ముందుకు సాగడం లేదని, తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు సోమవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పోస్టు కార్డుల ద్వారా విన్నవించుకున్నారు. భాషా పండితులు పదోన్నతుల కోసం జరుపుతున్న పోరాటంలో భాగంగా బోధన నిలిపివేశారని, వారి సమస్య హైకోర్టు పరిధిలో ఉన్న నేపథ్యంలో తక్షణమే సమస్యను పరిష్కరించి తమ చదువులు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ పాఠశాలకు చెందిన తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులు న్యాయమూర్తికి విజ్ఞప్తి చేశారు. తమ గురువులైన తెలుగు, హిందీ పండితులకు కలిగిన ఇబ్బందిని న్యాయపరంగా తొలగించి వారికి పదోన్నతులు కల్పించి, తమ గురువులకు న్యాయం చేయడంతో పాటు పరీక్షలకు సిద్ధమవుతోన్న తమకు సకాలంలో విద్యనందించేలా చర్యలు తీసుకోవాలని పోస్టు కార్డు ద్వారా కోరారు.

# ఎస్‌బిఐ ఎదుట సిపిఐ ధర్నా

కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 13 (మనం న్యూస్): ఆదాని స్టాక్స్ లో కుంభకోణంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయం ఎదుట సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతు వ్యతిరేక, కార్పొరేట్ సంస్థలకు మేలు చేకూర్చేదిగా ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అండదండలతో ప్రపంచంలోనే రెండవ కుబేరుడుగా ఎదిగిన ఆదాని ఎల్ఐసి నుంచి 80 వేల కోట్లు, బ్యాంక్ ఆఫ్ బరోడా నుంచి 5వేల300 కోట్లు, పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి 7 వేల కోట్లు, ఎస్‌బిఐ నుంచి 25వేల కోట్ల రూపాయల చొప్పున అనేక బ్యాంకుల నుంచి పెట్టుబడులు పెట్టినట్లు ఆరోపించారు. ఈ కారణంగానే ఎల్ఐసి దాదాపు 40 వేల కోట్లు నష్టపోయిందని, ఎస్‌బిఐకి 9 వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని, పది లక్షల కోట్ల రూపాయలు ఆదానీ కంపెనీలో నష్టం జరిగిందన్నారు. ఇలా ఇంకా నష్టం జరిగే ప్రమాదం ఉన్నందున ఆదానిపై విచారణ చేయాలని, అన్ని పార్టీలతో జాయింట్ పార్లమెంటరీ కమిటీని వేయాలని ప్రజల సొమ్మును ఆదాని కంపెనీలో ఎలా పెట్టుబడులు పెట్టారనే దానిపైన సిబిఐ, ఇడిలచే విచారణ జరిపి ఆదానీ ఆస్తులను జప్తు చేయాలని వెంకటస్వామి డిమాండ్ చేసారు. మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా ఆదానీ ఆర్థిక దోపిడీని అరికట్టాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వెంకటస్వామి హెచ్చరించారు. ఈ




కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, టేకుమల్ల సమ్మయ్య, బండ రాజిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కిన్నెర మల్లవ్వ, బోయిని తిరుపతి, పిల్లి కొమురయ్య, బామండ్లపల్లి యుగేందర్, మచ్చ రమేష్, నాయకులు బోనగిరి మహేందర్, నలువాల సదానందం, కొట్టే అంజలి, కూన రవి, న్యాలపట్ల రాజు, చెంచల మురళి, కేంసారం శ్రీనివాస్, నర్సింహులు,చొక్కల్ల శ్రీశైలం, నునావత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌కు చిత్రపటాన్ని అందించిన ప్రభాకర్



జమ్మికుంట రూరల్, ఫిబ్రవరి 13 (మనం న్యూస్): జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు అంబాల ప్రభాకర్ కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ ను కలెక్టరేట్‌లో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాను గీసిన ఆమె చిత్రపటాన్ని అదనపు కలెక్టర్‌కు అందించారు. తన ఆర్ట్ పెయింటింగ్ ను చూసి సంతోషం వ్యక్తం చేసిన గరిమా అగర్వాల్ అంబాల ప్రభాకర్‌ను అభినందించారు.

## దళితుల సమస్యలు పరిష్కరించాలి

### దళిత హక్కుల పోరాట సమితి వినతి పత్రం



తిమ్మాపూర్, ఫిబ్రవరి 13 (మనం న్యూస్ : దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ దళిత హక్కుల పోరాట సమితి కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సమితి జిల్లా అధ్యక్షులు బోయిని తిరుపతి మాట్లాడుతూ ఆలిండియా దళిత్ రైట్ మూవ్‌మెంట్ జాతీయ కౌన్సిల్ పిలుపు మేరకు దళితుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు బోయిని తిరుపతి, రాష్ట్ర సబ్ కమిటీ మెంబర్ తాళ్లపెల్లి లక్ష్మణ్, నాయకులు బోయిని అశోక్ పటేల్, చెంచల భీమయ్య, బోగిని రాజు, జి.సదయ్య, వి.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రామకృష్ణకు భారత్ భాషా భూషణ్ పురస్కారం



కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 13 (మనం న్యూస్): స్థానిక ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రముఖ కవి, సాహితీ వేత్త, శాతవాహన విద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ కల్వకుంట రామకృష్ణను భోపాల్‌లోని అఖిల భారతీయ భాష సాహిత్య సమ్మేళన సంస్థ జాతీయస్థాయిలో భారత్ భాషా భూషణ్ అవార్డుకు ఎంపిక చేసినట్లు అఖిలభారత భాషా సాహిత్య సమ్మేళన ప్రధాన కార్యదర్శి కృతి చతుర్వేది ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17వ తేదీన మధ్యప్రదేశ్ లోని భోపాల్ లో నిర్వహించనున్న పురస్కార ప్రధానోత్సవ సభలో మధ్యప్రదేశ్ వైద్యవిద్య, పునరావాస శాఖ మంత్రి విశ్వాస్ సారంగ్, సీనియర్ కవి డాక్టర్ యతేంద్రనాథ్ రామ్, డాక్టర్ రామ్ వల్లబ్ ఆచార్య చేతుల మీదుగా రామకృష్ణకు ఈ అవార్డును ప్రధానం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పురస్కారానికి రామకృష్ణ ఎంపిక కావడం పట్ల శాతవాహన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, ఆచార్య మల్లేశ్ సంకశాల, ఓఎస్డి డాక్టర్ వన్నాల రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య వరప్రసాద్, ఎస్సారార్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం.హిమబిందు, డాక్టర్ వి.భిక్షపతి, డాక్టర్ కే.సురేందర్ రెడ్డి, డాక్టర్ ఆడేపు శ్రీనివాస్, డాక్టర్ కె.మల్లారెడ్డి, పి.రాజు, మహేష్, సాహితీ వేత్తలు డాక్టర్ లక్ష్మణ్ రావు, కేఎస్.అనంతాచార్య, మాడిశెట్టి గోపాల్, నంది శ్రీనివాస్, వైరాగ్యం ప్రభాకర్ తదితరులు రామకృష్ణను అభినందించారు.

## అంబాలాపూర్‌లో బిజెపి కార్నర్ మీటింగ్



శంకరపట్నం, ఫిబ్రవరి 13 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం అంబాలాపూర్ గ్రామంలో బిజెపి శక్తి కేంద్ర ఇంచార్జీ మహేందర్ రెడ్డి, సుధ గోని శ్రీనివాస్‌ల అధ్యక్షతన సోమవారం కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జానపట్ల స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకటరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారని, కరోనా కష్టకాలం నుండి పేద ప్రజలకు ఉచితంగా రేషన్ అందిస్తూ నిరుపేదలకు బాంధవుడయ్యారన్నారు. రాష్ట్రంలోని కెసిఆర్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని, ఇచ్చిన హామీలను నెరవేర్చని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుకుంటోందని విమర్శించారు. ప్రజలు బిఆర్ఎస్ పాలనతో విసుగెత్తిపోయారని, మార్పు కోసం ఆలోచిస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండే భారతీయ జనతా పార్టీకి మద్దతు పలికి, రానున్న ఎన్నికల్లో ఘన విజయాన్ని అందించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు, ఎంపిటిసి సభ్యులు ఏనుగుల అనిల్, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, సీనియర్ నాయకులు పలకల రాజిరెడ్డి, దండు కొమురయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు అంతం రాజిరెడ్డి, జయపాల్, మండల కార్యదర్శులు సంపత్, నరేందర్, ఓబిసి మోర్చా అధ్యక్షుడు గౌరవెల్లి శ్రీనివాస్, యువమోర్చా మండల అధ్యక్షుడు బుడిగె నరేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ చుక్కల శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇంచార్జిలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలే ప్రజలను ఆదుకుంటున్నాయి

### బిజెపి జిల్లా కార్యదర్శి భాస్కరాచారి




తిమ్మాపూర్, ఫిబ్రవరి 13 (మనం న్యూస్): ఆపదలో ఉన్నటు ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలే అండగా ఉంటున్నాయని బిజెపి కరీంనగర్ జిల్లా కార్యదర్శి, గంగిపెల్లి ఎంపిటిసి సభ్యులు రంగు భాస్కరాచారి పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాగోస-బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా తిమ్మాపూర్ మండలంలోని పోరండ్ల, మన్నెంపల్లి గ్రామాల్లో సోమవారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన భాస్కరాచారి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కేంద్ర నిధులతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యొక్క అనాలోచిత నిర్ణయాలతో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ధరణి పోర్టల్ తో చాలా రైతులు,భూస్వాములు నష్టపోతున్నారని పేర్కొన్నారు.సమస్యల పరిష్కారంలో అధికారులు విఫలమవుతున్నారని తెలిపారు.గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం బిజెపి కార్యకర్తలు అండగా ఉండి పోరాడాలని సూచించా రు. పార్టీ సూచనల మేరకు శక్తి కేంద్రాలను పటిష్ట పరచాలని తెలిపారు. బూత్ ల వారిగా పార్టీ ని బలోపేతం చేయాలని అన్నారు. కేంద్రం కల్పిస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించా లని పేర్కొన్నారు. కార్నర్ మీటింగ్ ల ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, శక్తి కేంద్రాల ఇంచార్జి లు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, మావురపు సంపత్, జిల్లా కార్యవర్గ సభ్యులు తమ్మిశెట్టి మల్లయ్య, బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు ఒడ్నాల రవీందర్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, బూత్ కమిటీ అధ్యక్షులు బొజ్జ కుమార్, వెలుగు మధు, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కామెర రవీందర్, కందుకూరి ఈశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం పరిశీలన



హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 13, (మనం న్యూస్) : మండలంలోని చెల్పూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం ఆర్డీవో హరిసింగ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాన్ని అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగు శిబిరంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దన్నారు. ఈయన వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

### వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించాలని

# సెస్ కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 13, (మనం న్యూస్): వ్యవసాయ రంగానికి అప్రకటిత విద్యుత్ కోతలు నిలిపివేయాలని, 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ సెస్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కెకె.మహేందర్ రెడ్డి, టిపిసిసి సభ్యులు నాగుల సత్యనారాయణ గౌడ్, డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైతాంగం పంటలు పండించనట్లు, విద్యుత్ కోతలు పెట్టినట్లు, బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లుగా ప్రచారం చేసుకొని ఇప్పుడు వ్యవసాయ రంగానికి త్రీఫేస్ కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో అర్థం కాని పరిస్థితుల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని అయోమయానికి గురిచేసిందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో తీవ్రమైన వరి సాగు జరుగుతుందని, వరి సాగుకు నీరు అవసరాన్ని బట్టి రైతులు వ్యవసాయ మోటార్లకు ఆటోమెటిక్ స్టార్టర్లు పెట్టుకుంటే 24 గంటలు కరెంటు ఉండటంవల్ల ఆటోమేటిక్ స్టార్టర్లు




అవసరం లేదని విద్యుత్ శాఖ అధికారులు వాటిని తొలగించడం జరిగిందని గుర్తుచేశారు. ప్రస్తుతం కనీసం 24 గంటలు కాకపోయినా కనీసం నాలుగు గంటల నాణ్యమైన విద్యుత్తు కూడా అందించడం లేదని మండిపడ్డారు. కనీసం రెండు మూడు గంటల నిరంతర విద్యుత్ కూడా అందించలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని విమర్శించారు. విద్యుత్ అందించే సమయంలో నిలకడమైన వ్యవస్థ లేనందున రైతులు తమ సొంత పనులు మానుకొని కరెంటు వచ్చే సమయం కోసం వేచి చూస్తూన్నారని అన్నారు. ప్రభుత్వం 24 గంటల విద్యుత్ అందిస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని, రాత్రి వేళలో విద్యుత్తు అందించడం వల్ల పొలాలలోకి వెళ్లే రైతులు పాముకాట్లకు గురవుతున్నారని తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్ళు తెరవాలని, వరి నాట్లు ప్రారంభమై కనీసం 20 రోజులు కూడా కాలేదని, అయినప్పటికీ ఈ అప్రకటిత విద్యుత్ కోతలతో భూములు నెర్రలు పారి వరి పంటలు పండే పరిస్థితి లేక రైతులు పెట్టుబడి భారాన్ని మోయవలసి వస్తుందన్నారు. వ్యవసాయ బావుల్లో, బోర్లలో నీరు ఉన్నప్పటికీ విద్యుత్తు అందలేక పంటలు పండించలేని దుస్థితిలో రైతులు ఉన్నారన్నారు. అందుచేత ఇప్పటికైనా ప్రభుత్వం కనీసం వ్యవసాయం కోసం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉచిత నాణ్యమైన త్రి ఫేస్ కరెంటు ఇవ్వాలని పిసిసి తరుపున డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్యలను తక్షణమే పరిష్కరించినట్లయితే రైతుల పక్షాన మరోమారు తీవ్రమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, అవసరమైతే రాష్ట్ర రైతాంగంతో కలిసి హైదరాబాదులోని విద్యుత్ సౌదాను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు ఆకునూరి బాలరాజ్, కుస రవీందర్, కాముని వనిత, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కె గౌస్, తాటి ప్రభాకర్, చిలుక రమేష్, జడ్పీటీసీ నాగం కుమార్, పట్టణ మండల అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, సాగరం వెంకటస్వామి, జాలగం ప్రవీణ్, ఏళ్ల బాలరెడ్డి, దొమ్మటి నర్సయ్య, హమీద్, ఫిరోజ్ పాషా, చింతపంటి రామస్వామి, పాసుల వెంకన్న, ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, సర్పంచ్ ప్రదీప్, కిసాన్ సెల్ కార్యవర్గం మర్రి శ్రీనివాస్ రెడ్డి, పొన్నాల పర్శారములు, మోహన్ రెడ్డితో పాటు జిల్లా, మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయానికి అప్రకటిత కోతలు నిలిపివేయాలని

## విద్యుత్ శాఖ కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా



కరీంనగర్, ఫిబ్రవరి 13 (మనం న్యూస్)ః వ్యవసాయ రంగానికి అప్రకటిత విద్యుత్ కోతలు నిలిపివేస్తూ, 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని విద్యుత్ శాఖ ఎస్ఇ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్తి కృష్ణా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డిలు మాట్లాడుతూ వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్‌నందిస్తున్నామని ప్రకటించుకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసగిస్తోందన్నారు. ఎప్పుడు కరెంటు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితుల్లో పంటలను కాపాడుకోవడానికి అన్నదాతలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. కనీసం రెండు గంటల నిరంతర విద్యుత్ కూడా అందించలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం 24 గంటల విద్యుత్ అందిస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని లేని పక్షంలో రైతుల పక్షాన మరోమారు తీవ్రమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, అవసరమైతే రాష్ట్ర రైతాంగంతో కలిసి హైదరాబాదులోని విద్యుత్ సౌదా ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వైద్యుల అంజన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, శ్రీమతి కర్ర సత్య ప్రసన్న రెడ్డి, శ్రావణ్ నాయక్, నాయకులు అబ్దుల్ రహమాన్, చిట్కురి అనంతరెడ్డి, కల్వల రామచందర్, బోనాల మురళీ మనోహర్, రామిడి రాజిరెడ్డి, గోపు మల్లారెడ్డి, నందగిరి రవీంద్రచారి, కుర్ర పోచయ్య, లావణ్య, పుష్పలత, జ్యోతి, సునిత, కవిత, శకుంతల, రామిడి తిరుపతిరెడ్డి, కామ్డి రామిరెడ్డి, పూదరి శివ, మొసర్ల రామ్ రెడ్డి, సంపత్, గూడెపు సారంగపాణి, సాహెబ్ హుస్సేన్, కంది తిరుపతిరెడ్డి, రోళ్ళ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ పై అవిశ్వాసానికి లేఖ

సుల్తానాబాద్,ఫిబ్రవరి 13 మనం న్యూస్ ః సుల్తానాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునితపై అవిశ్వాసాన్ని ప్రకటించారు.చైర్‌పర్సన్‌పై అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ కౌన్సిలర్లు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణకు సోమవారం లేఖ అందజేశారు. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ గత మూడేళ్లుగా మున్సిపల్ పర్సన్ అభివృద్ధిని మర్చిపోయారని చైర్‌పర్సన్ భర్త ఒంటెద్దు పోకడలతో విసిగిపోయి అవిశ్వాస తీర్మానం కలెక్టర్ కు అందజేశామన్నారు.



## క్రీడలు మానసిక శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయి

### సర్పంచ్ గొల్లె కావేరి భూమేష్



ఎలిగేడు,ఫిబ్రవరి 13 మనం న్యూస్ ః ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామంలో,ఎలిగేడు,జూలపల్లి మండలాల స్థాయి క్రికెట్ ఇన్ టోర్నమెంట్ దూళికట్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. సోమవారం రోజున జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మొదటి విన్నర్ గా ముప్పిరితోట జట్టు నిలవగా రన్నర్‌గా దూళికట్ట జట్లు నిలిచాయి. గెలిచిన జట్టుకు కేసీఆర్ దళం రాష్ట్ర నాయకులు బొద్దుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో 15 వేల రూపాయలు విన్నర్‌కి అందించగా రన్నర్‌కి 7500 రూపాయలు అందించారు. ఈ సందర్భంగా దూళికట్ట,ముప్పిరితోట సర్పంచులు మాట్లాడుతూ క్రీడలు యువతలో చెడు వ్యవసనాలు దూరం చేసి,మానసిన శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పిరితోట గ్రామ సర్పంచ్ పెద్దల్ల ఐలయ్య,నాయకుల నరినేని సుధాకర్‌రావు, శ్రీనివాసరావు,ఫౌండేషన్ అధ్యక్షులు భూమేష్,నారగోని విజయ్ కేసిఆర్ సేవాదళ మండల అధ్యక్షులు బింగి రాజు,నాయకులు కాంతయ్య, నిర్వాహకులు రాజు,రెండు గ్రామాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.